RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శనివారం 18 జూలై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 318 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## ఆ బిల్లుల ఆమోదమే ప్రభుత్వ ప్రాధాన్యం

- పార్లమెంట్ సమావేశాలపై చీణూ వ్యూహరచన
- దిల్లీలోని కర్తవ్యభవన్‌లో సమావేశమైన ఎన్‌డీఏ కూటమి
- రానున్న వర్షకాల సమావేశంలో ప్రభుత్వ విధివిధానాలపై సాగిన చర్చలు
- ప్రవేశపెట్టబోయే బిల్లులపై కసరత్తు చేస్తున్న కూటమి
- డీలిమిటేషన్‌పై అధ్యయనం చేసి నిర్ణయం తీసుకుంటామన్న డీఎంకే



## ఏ దిక్కు నుంచి బుల్లెట్లు దూసుకొస్తాయో ఊహించలేని పరిస్థితి

- పంజాబ్ ప్రభుత్వంపై మోదీ ధ్వజం
- ఆప్ ప్రభుత్వంలో నేరగాళ్లు బహిరంగంగానే బెదిరింపులకు దిగి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ధ్వజం
- పంజాబ్ రాష్ట్ర బడ్జెట్‌లో సింహభాగం కేవలం అప్పులు తీర్చుడానికే వినియోగిస్తున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వాన్ని నడుపుతున్న పెద్దలు ఆ నిధులను తమ సొంత పనులకు వాడుకుంటూ ప్రజాధనంతో విలాసాలు అనుభవిస్తున్నారు





## తెలంగాణ ఉద్యోగుల ఆరోగ్య పథకం ప్రారంభం

- కొత్తహెల్త్ కార్డులు అందజేసిన మంత్రులు
- సచివాలయంలో నూతన ఈహెచ్‌ఎస్ ప్రారంభ కార్యక్రమం
- ఉద్యోగుల హెల్త్‌కార్డులను ఆవిష్కరించిన భట్టి విక్రమార్క, రాజనరసింహ
- 9.5 లక్షల మంది ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపేలా ఈహెచ్‌ఎస్ తెచ్చామన్న భట్టి

హైదరాబాద్

ఉద్యోగుల సంక్షేమాన్ని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల పాటు గత బీఆర్ఎస్? ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని, ఇతర ప్రయోజనాలను విస్మరించిందని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత చికిత్సల కోసం రూపొందించిన ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. నూతన ఈహెచ్ఎస్ పోర్టల్, హెల్త్‌కార్డులను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 17లక్షల 88వేల - మిగతా3లో

## ధరణి లావాదేవీలపై విచారణకు సిట్

- ధరణి పోర్టల్ అవకతవకలపై సిట్
- సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ భేటీ
- ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని నిర్ణయం
- పంచాయతీల ఆదాయం సొంత ఖాతాలోనే జమ చేయాలని నిర్ణయించిన కేబినెట్
- ఇప్పటికే చేపట్టిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో దాదాపు 10 వేలకుపైగా అనుమానాస్పద లావాదేవీలున్నట్లు ప్రభుత్వం గుర్తించింది




హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు గంటల పాటు సాగిన ఈ భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. ధరణి లావాదేవీలపై సమగ్రవిచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో సిట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీల ఆదాయం సొంత ఖాతాలోనే జమ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ సమావేశం అనంతరం నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. భూముల రికార్డులు, భూ క్రయ విక్రయాలకు సంబంధించి ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణకు ప్రత్యేక సిట్? ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపిందని - మిగతా3లో



## ఉచిత హామీలు ఇచ్చే పార్టీల గుర్తింపు రద్దు చేయాలి

- లిస్టింగ్ చేయాలంటూ సుప్రీంను కోరిన పిటిషనర్
- ఉచితాలపై దాఖలైన పిల్‌ను త్వరగా విచారించాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి
- 2022లోనే కేంద్రం, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం




## మెక్సికోలో భారీ భూకంపం

- మెక్సికో దక్షిణ పసిఫిక్ తీరంలో భారీ భూకంపం
- రిక్టర్ స్కేలుపై 7.3గా నమోదైన భూకంప తీవ్రత
- గ్వాటెమాలా, ఎల్ సాల్వడార్ వరకు కంపించిన భూమి



## పదేళ్లలో 152 పేపర్ లీక్‌లు

- ఈ నాలుగు అన్యాయాలపైనే పోరాడాలి' : విద్యార్థులతో రాహుల్ గాంధీ
- విద్యార్థులు 4 రకాల అన్యాయాల్ని ఎదుర్కొంటున్నారు:
- డెహ్రాదూన్‌లో ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడిన రాహుల్ గాంధీ
- పేపర్ లీక్స్ నిజాయతీ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని వ్యాఖ్యలు

## అక్టోబరు వరకు లోటు వర్షపాతమే


- గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న రైతాంగం
- రిజర్వాయర్లలో నీటి నిల్వలూ అంతంతే
- సాగునీటి లభ్యత ఆధారంగానే పంటలు వేయాలి
- వరిలో స్వల్పకాలిక రకాలను పండించాలి
- అత్యవసర ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికలో సిఫార్సులు



హైదరాబాద్

తెలంగాణలో వానాకాలం సీజన్ అత్యంత కీలకమైన ఐదు నెలల్లోనూ తీవ్రమైన వర్షాభావ పరిస్థితులే నెలకొని ఉంటాయని ప్రభుత్వం వెల్లడించింది. గత 46 రోజులుగా లోటు వర్షపాతం ఉండగా ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో కూడా సాధారణ వర్షపాతం కంటే తక్కువగానే నమోదవుతుందని పేర్కొంది. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాలకు - మిగతా3లో

## తెలంగాణలో పొలిటికల్ తీన్‌మార్!



- తెలంగాణ దంగల్ 2029కి సెమీఫైనల్స్ షురూ..
- మొదటి నుంచీ తెలంగాణ రైజింగ్ అంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- డెవలప్‌మెంట్ సబ్జెక్ట్‌లో భిన్నాభిప్రాయాలుంటే ఉండొచ్చు.
- పొలిటికల్‌గా మాత్రం తెలంగాణ రైజింగే..!
- దీంతో టాప్‌గేర్‌లోకి వచ్చాయి మూడు పార్టీలు.
- ఎవరి బ్యాటింగ్ వాళ్లు ఆడుతూ, స్కోరు బోర్డును పరుగులెత్తిస్తున్నారు.
- మూడు పార్టీల మధ్య ఒక నంబర్‌గేమ్ కూడా మొదలైంది



## పౌరసత్వ నిర్ధారణకు ఆ పత్రాలు చెల్లవు

- పౌరసత్వానికి భూమి పత్రాలు ఆధారం కాదని కలకత్తా హైకోర్టు తీర్పు
- చొరబాటు ఆరోపణలతో అరెస్టయిన వ్యక్తి పిటిషన్‌పై విచారణ
- సరైన పౌరసత్వ ధ్రువపత్రాలు సమర్పించాలని పిటిషనర్‌కు ఆదేశం
- ఆధార్, ఓటర్ ఐడీ వంటివి కూడా పౌరసత్వానికి నిశ్చయమైన ఆధారాలు కావని స్పష్టం

# ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానంపై త్వరలో నిర్ణయం

**-- క్యాబినెట్ సబ్ కమిటీకి మాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) వినతి**




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేదీ, 17/7/2026** హైదరాబాద్, జూలై 15: ఎస్సీ వర్గీకరణ అనంతరం అమలులో ఉన్న రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా మాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాలు, సభలు, నిరాహార దీక్షల నేపథ్యంలో బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లిమంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, డాక్టర్ వివేక్ వెంకటస్వామి, సీతక్క, ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పాల్గొన్నారు. సమావేశంలో మాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర కన్వీనర్ దామాల సర్వయ్య మాట్లాడుతూ, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు అనంతరం మాల సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగాలు, రోస్టర్ విధానంలో జరిగిన నష్టాన్ని అమలు వల్ల మాలలకు కలిగిన అవకాశాల నష్టం, నియామకాలు మరియు విద్యా ప్రవేశాల్లో ఎదురైన ఇబ్బందులను సబ్ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకాల ప్రకారం కాకుండా, సమగ్ర ఎంపిరికల్ డేటా సేకరించకుండా, 2011 జనాభా లెక్కలు మరియు సంబంధిత కమిషన్ నివేదిక ఆధారంగా అమలు చేయడం వల్ల మాలలు తీవ్రంగా నష్టపోయారని మాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు పేర్కొన్నారు. తప్పు గణాంకాల ఆధారంగా కాకుండా తాజా, సమగ్ర డేటాను పరిగణనలోకి తీసుకుని, వర్గీకరణ శాతాలు మరియు రోస్టర్ విధానాన్ని సవరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) జాతీయ అధ్యక్షులు గండమాల చెన్నయ్య మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన రోస్టర్ విధానంపై క్యాబినెట్ సబ్ కమిటీ వీలైనంత త్వరగా స్పష్టమైన నిర్ణయం తీసుకుని, మాలలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని కోరారు. మాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రతినిధుల వినతిని శ్రద్ధగా విన్న క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఈ అంశంపై సమగ్రంగా పరిశీలించి త్వరలో తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర కన్వీనర్ దామాల సర్వయ్య, జాతీయ అధ్యక్షులు గండమాల చెన్నయ్య, అధ్యక్షులు అవుల సుధీర్ తదితర నాయకులు పాల్గొన్నారు . రోస్టర్ పాయింట్లను సవరణ చేసేవరకు గవర్నమెంట్ నోటిఫికేషన్ రిలీజ్ చేయకూడదని ప్రభుత్వాన్ని మాల సంఘాల జేపీసీ డిమాండ్ చేస్తుంది

## ఔషధ మొక్కలను పెంచి ఆదర్శ క్షేత్రంగా ఆవేర్ భగవతీపురం ఆయుర్వేదం ఆస్పటల్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం జులై 17** 17-7-2026న అవేర్ భగవతిపురంలో మరో చారిత్రాత్మక సంఘటన జరిగింది. 10 ఎకరాల శ్రీ మాధవన్జీ ధన్వంతరి ఔషధ వనం ప్రారంభించబడింది. ఇక్కడ ఔషధ మొక్కలను పెంచుతారు. సుమారు 27 రకాల ఔషధ మొక్కలను పండిస్తారని అంచనా. ఈ ప్రాజెక్టుకు (ఐసీఎంఆర్ )భాగస్వామిగా ఉంది. ఢిల్లీ నుండి నలుగురు శాస్త్రవేత్తలు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వారిలో సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ జనేష్, డాక్టర్ దుర్గా ప్రసాద్, వృక్ష శాస్త్రవేత్త డాక్టర్ రంజిత్ ఉన్నారు. రాబోయే 6 నెలల పాటు ఔషధ మొక్కలను పెంచి, దీనిని ఒక ఆదర్శ క్షేత్రంగా తీర్చిదిద్దుతారు. ఆరు నెలల తర్వాత, శాస్త్రవేత్తలు ఆచరణాత్మక అనుభవం కోసం శిక్షణ పొందుతారు. ఈ విధంగా భగవతిపురం ఔషధ మొక్కల పరిజ్ఞానానికి కేంద్రంగా మారి, ఆయుర్వేద ఆసుపత్రులకు ఔషధ మొక్కలను సరఫరా చేస్తుంది. ఇకపై కేరళకు వెళ్లవలసిన అవసరం లేదు. అంటూ తెలియడం జరిగింది

## ఉప్పులూరి గణపతి శాస్త్రి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు ఉప్పులూరి గణపతి శాస్త్రి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి నటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరి ఉప్పులూరి గణపతి శాస్త్రి ప్రముఖ వేద పండితులు ఆయన తూర్పుగోదావరి జిల్లాకు చెందినవారు హైదరాబాద్లో నివాసం ఉన్నారు వేతశాస్త్రాల పరిరక్షణకు వేద సారాన్ని ప్రచారం చేయడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు ఆయనకు వివిధ భాష వేద పాఠశాలంకరణ సాంగ వేదార్థ వాచస్పతి వీరభాషా చర్య అమ్నాయ సరస్వతి కళా సరస్వతి అనే బిరుదులు ఉన్నాయి హైదరాబాదులో ఆయన పేరు మీదుగా ఉప్పులూరి గణపతి శాస్త్రి వేద శాస్త్ర పరిషత్ అనే సంస్థ ఉంది వంశపారంపర్యంగా ఆయనకు పిఠాపురం సంస్థానంలో ఆస్థానం పదవి తగ్గడంతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆయన వేత పండితునిగా ఆయనను నియమించుకున్నారు లక్ష్మీరంజనం ఆధ్వర్యంలో తయారైన సంగ్రహంగా విజ్ఞాన పోషములో యజుర్వేదానికి సంబంధించిన సమాచారాన్ని పుల్లూరు గణపతి శాస్త్రి అందించారు పివిఆర్కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహ అధికారిగా ఉన్నప్పుడు ఓసారి అక్కడ తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది అప్పుడు ఆయన గణపతి శాస్త్రి అధ్వర్యంలో వరుణయాగం జరిపించడంతో తిరుమలలో వర్షం పడింది ఆయన హైదరాబాదులో ఉండగా వేస్ట్ మారేడ్పల్లిలోనే తన నివాసం నుండి రోజు 12 మైలు నడిచి చీకటిపల్లి లోని వేద సంస్థలు జరిగే ఘన స్వస్తి కొరకు వెళ్లేవారు శిష్యులతో కలిసి రాధనంత వేదాలను వల్లే వేస్తూ వెళ్లేవారు కనీసం పాదరక్షలు కూడా ధరించేవాడు కాదు పెద్దగా మాట్లాడడానికి ఇష్టపడేవారు కాదు కానీ వేదంలోని ప్రతి అక్షరం వెనుక ఆహ్వాని చిన్న పిల్లలకు సైతం అర్థమయ్యేలా వివరించగల ప్రతిభా మూర్తి ఆయన అత్యంత నైష్టిక బ్రాహ్మణుడైన అంటరానితనాన్ని ఎప్పుడు పాటించలేదు ఇతర కులాల వారిని ఎప్పుడు చిన్నచూపు చూడలేదు బ్రాహ్మణ తత్వం అనేది పుట్టుకతో కాదు జన్మ సంస్కారంతో వస్తుంది ఆయన అభిప్రాయం సత్యసాయిబాబా ఆయన మీద ఎంతో గౌరవంతో తన ఆశ్రమమైన ప్రశాంతి నిలయంలో విజ్ఞాధులను నిర్వహించడానికి ఆహ్వానించేవాడు 1985లో భారత ప్రభుత్వం పద్మ విభీషణ్ బహుమతితో సత్కరించింది శతవసంతాలు చూసినా ఆయన 17 జూలై 1989 రోజున మరణించడం జరిగింది తన భౌతికకాయాన్ని ధ్వజించారు విధానం ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఆయన కొన్ని పుస్తకాలను కూడా రాశారు ఈరోజు వీడియోకా వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనవడు

## భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేదీ, 17/7/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఎస్ ఆర్ --2026) కార్యక్రమంలో భాగంగా, నిర్మల్ మండలంలోని ఎల్లాపల్లి గ్రామపంచాయతీలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు ( బి ఎల్ ఓ లు) చేపడుతున్న ఓటరు నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. అనంతరం తమ ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, అర్హులైన వారందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వీరితో పాటు అల్లోల మురళీధర్ రెడ్డి ప్రముఖ పారిశ్రామికవేత్త, అల్లోల సురేందర్ రెడ్డి, భీం రావు సర్పంచ్, రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్, గోవర్ధన్ రెడ్డి మాజీ ఎంపీపీ, ధర్మాజీ రాజేందర్ , మల్లేష్ నిర్మల్ మండల కన్వీనర్, అధికారులు, బి ఎల్ ఓ లు, మరియు తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ సవరణపై ప్రత్యేక అవగాహన



**చేవెళ్ల జూలై 17 మహాన్ న్యూస్** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా ఎస్ఐఆర్, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమన్వయంతో విజయవంతం చేయాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకటరెడ్డి పిలుపునిచ్చారు. పురపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సమావేశంలో ఆమె ఈ మేరకు సూచించగా, కమిషనర్ బి. యాదగిరి సవరణ ప్రక్రియను వివరించి వంద శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అమరవీరుల స్థూపం ఆవిష్కరణను విజయవంతం చేద్దాం!.

**తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక (ఒఖ జీూజ).**

**తెలంగాణ జాతి పిత గా ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను అధికారికంగా గా ప్రకటించాలి అని సమావేశంలో తీర్మానం.**





**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 17:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో స్తానిక శాసన సబ్యులు వీర్లపల్లి శంకర్ సొంత నిధులతో తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మించి జూలై ఆదివారం నాడు 19 వ తేదీన ఆవిష్కరించడం అభినందనీయం అని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక (ఒఖ జీూజ), ఆనాటి ౧జీూజ నాయకులు అన్నారు. శుక్రవారం నాడు తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక (ఒఖ జీూజ) డివిజన్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం షాద్ నగర్ ఫెన్షనర్ భవన్లో టీజీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించే విధంగా ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిజమైన ఉద్యమ కారులకు న్యాయం జరిగే విధంగా ఈ కమిటీ పని చేయాలని తీర్మానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతి పితాగా ప్రకటించాలి. అలానే స్తానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ సొంత ఖర్చులతో నిర్మించిన అమర వీరుల స్థూపం ఆవిష్కరణను విజయవంతం చేయాలని, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక (ఒఖ జీూజ) సలహా దారులు వంగూరి గంగి రెడ్డి, రాంబల్ నాయక్, పంది వెంకట్రాంరెడ్డి, నక్కల వెంకటేష్ గౌడ్, రామారావు, అబ్దుల్ రబ్ జామి, గౌరవ అధ్యక్షులు పినపాక ప్రభాకర్, అధ్యక్షులు టిజి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కోశాధికారి కే వంశీ కృష్ణ, నాయకులు నందిగామ సురేష్ , అర్జునప్ప, సిరాజ్, సురేష్ రెడ్డి, వెంకట్, బాలు నాయక్, బాబూరావు, మేకల వెంకటేష్, ఆర్ల యాదయ్య, రాఘవేంద్ర రెడ్డి, అశోక్ రెడ్డి, రతన్ నాయక్, బుద్దల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగమయ్య కాలనీలో జన సమూహాల మధ్య నీటి కుంపటి .


**లిపట్టించుకోని అధికారులు,**





అమీన్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ లో లింగమయ్య కాలనీ మురికి కుంపల మారింది. వర్షాలు వస్తే మురికి నీరు అంతా తమ ఇళ్లలోకి వస్తుందని అక్కడి గ్రామస్తులు తెలియపరిచారు. ఇలా నీరు రావడం వల్ల , దోమలు , ఉండటంవల్ల చిన్నపిల్లలు, విష జ్వరాలకు గురవుతున్నారు,మున్సిపల్ అధికారులకు ఎంత చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారి ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇక్కడ ఉన్న రాజకీయ నాయకులు మాకు ఓటు వేయండి అభివృద్ధి చేసి చూపిస్తాం అని ఇక్కడి నాయకులు ఓట్లు వేసేదాకా మా ఇళ్ళ చుట్టూ తిరిగి ఇప్పుడు మాత్రం ఒక్కరు కూడా కనిపించడం లేదు. అంటే గెలవకముందు ఒక మాట గెలిచాక ఇంకో మాట మాట్లాడుతున్నారు. ఇలా ఉండగా మున్సిపల్ సిబ్బందికి తెలియచేస్తే చేస్తాం చూస్తాం అంటున్నారు తప్ప ఇండ్లలోకి ఎంత నీరు వచ్చిన మమ్మల్ని పట్టించుకోవడం లేదు అని ప్రజలు తెలియజేస్తున్నారు.

## ఆడం స్మిత్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు అర్థశాస్త్ర పితామహుడు గా పేరుగాంచిన ఆడం స్మిత్ 16 జూన్ 1723 రోజున స్లాట్ ల్యాండ్ లోని కిల్ కార్డీలో జన్మించాడు ఇతను బ్రిటన్ దేశానికి చెందిన తత్వవేత్త ఆర్థిక వేత్త 1776 లో రచించిన వెల్త్ ఆఫ్ నేషన్స్ గ్రంథం వల్ల ప్రసిద్ధి చెందాడు సాంప్రదాయ ఆర్థికవేత్త అయిన ఆడం స్మిత్ స్వేచ్ఛ వాణిజ్యం పెట్టుబడిదారీ విధానం లిబర లిజం లపై అనేక రచనలు చేశాడు అరిస్టాటిల్ హబ్స్ జాన్ లాక్ ఫ్రాంకో ఈస్ కే అనే ముదలకు వారి వల్ల ప్రభావితుడైనాడు స్కాటిష్ తత్వవేత్త డేవిడ్ తో పరిచయం అతని ఆర్థిక సిద్ధాంతాల అభివృద్ధికి దోహద పడింది , 1776, మరణించే వరకు వారి మధ్య స్నేహం కొనసాగింది అర్థశాస్త్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడిన ఆడం స్మిత్ 1790లో మరణించినాడు జననం 5 జూన్ 1723 కిర్ కాల్ డి స్కాట్లాండ్ మరణం 17 జూలై 1790 వయస్సు 67 ఏడిన్ బర్గ్ స్కాట్లాండ్ సాంప్రదాయ ఆర్థిక శాస్త్రము రాజకీయ తత్వము ఎథిక్స్ అర్థశాస్త్రము సాంప్రదాయక ఆర్థిక శాస్త్రము ఆధునిక స్వేచ్ఛ విఫని శ్రమ విభజన అదృశ్య హస్తము అరిస్టాటిల్ హబ్స్ లాక్ మండే విల్ హచ్ సన్ హుమ్ మాంటెస్క్యూ కేనే మాల్థాస్ రికార్డు మిల్క్ కిన్స్ ఫ్రీడ్ మాన్ మార్క్స్ ఏంజెల్స్ అమెరికా స్థాపిక పితలు జోన్స్ కి ఆగస్టు కోమట్ బాల్యం ఆడం స్మిత్ స్కాట్లాండ్ లోని కిర్ కార్డియో లో 1723 జూన్ 5 తేదీన జన్మించాడు ఇతని తండ్రి కష్టం కంట్రోలర్గా పనిచేసేవాడు ఇతని యొక్క సరైన జన్మ తేదీ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి జిప్సీలచే కిడ్నాప్ కు గురయినాడు అతని మామ వెంటనే స్పందించి తల్లి వద్దకు చేర్చాడు విద్య భ్యసం 16 సంవత్సరాల వయసులోనే ఆర్డర్ స్మిత్ గ్లాస్కో శ్వవిద్యాలయంలో చేరి నైతిక తత్వశాస్త్రం అభ్యసించాడు ఇక్కడ ఉన్నప్పుడు స్మిత్ స్వేచ్ఛ వాదం తర్కం ప్రసంగాలలో నైపుణ్యం సంపాదించాడు 1740లో స్మెల్ ఎగ్జిబిషన్ అవార్డు పొందినాడు ఆ తరువాత ఆక్స్ఫర్డ్ లోని బాలియోల్ కళాశాలలో చేరినారు కానీ బ్రిటన్ కార్యాలయాలు అతనికి నచ్చలేదు నేషన్ అయిదో భాగంలో స్మిత్ ఇదే విషయాన్ని చెబుతూ స్కాట్లాండ్లో పోలిస్తే ఆక్స్ఫర్డ్ క్రేన్ బిల్డ్ విశ్వవిద్యాలయాలలో శిక్షణ నాణ్యత అంతగా లేదని వివరించాడు ఈరోజు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా వీరికి ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం ఈరోజు అర్థశాస్త్ర పితామహుడు గా పేరుగాంచిన ఆడం స్మిత్ 16 జూన్ 1723 రోజున స్లాట్ ల్యాండ్ లోని కిల్ కార్డీలో జన్మించాడు ఇతను బ్రిటన్ దేశానికి చెందిన తత్వవేత్త ఆర్థిక వేత్త 1776 లో రచించిన వెల్త్ ఆఫ్ నేషన్స్ గ్రంథం వల్ల ప్రసిద్ధి చెందాడు సాంప్రదాయ ఆర్థికవేత్త అయిన ఆడం స్మిత్ స్వేచ్ఛ వాణిజ్యం పెట్టుబడిదారీ విధానం లిబర లిజం లపై అనేక రచనలు చేశాడు అరిస్టాటిల్ హబ్స్ జాన్ లాక్ ఫ్రాంకో ఈస్ కే అనే ముదలకు వారి వల్ల ప్రభావితుడైనాడు స్కాటిష్ తత్వవేత్త డేవిడ్ తో పరిచయం అతని ఆర్థిక సిద్ధాంతాల అభివృద్ధికి దోహద పడింది , 1776, మరణించే వరకు వారి మధ్య స్నేహం కొనసాగింది అర్థశాస్త్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడిన ఆడం స్మిత్ 1790లో మరణించినాడు జననం 5 జూన్ 1723 కిర్ కాల్ డి స్కాట్లాండ్ మరణం 17 జూలై 1790 వయస్సు 67 ఏడిన్ బర్గ్ స్కాట్లాండ్ సాంప్రదాయ ఆర్థిక శాస్త్రము రాజకీయ తత్వము ఎథిక్స్ అర్థశాస్త్రము సాంప్రదాయక ఆర్థిక శాస్త్రము ఆధునిక స్వేచ్ఛ విఫని శ్రమ విభజన అదృశ్య హస్తము అరిస్టాటిల్ హబ్స్ లాక్ మండే విల్ హచ్ సన్ హుమ్ మాంటెస్క్యూ కేనే మాల్థాస్ రికార్డు మిల్క్ కిన్స్ ఫ్రీడ్ మాన్ మార్క్స్ ఏంజెల్స్ అమెరికా స్థాపిక పితలు జోన్స్ కి ఆగస్టు కోమట్ బాల్యం ఆడం స్మిత్ స్కాట్లాండ్ లోని కిర్ కార్డియో లో 1723 జూన్ 5 తేదీన జన్మించాడు ఇతని తండ్రి కష్టం కంట్రోలర్గా పనిచేసేవాడు ఇతని యొక్క సరైన జన్మ తేదీ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి జిప్సీలచే కిడ్నాప్ కు గురయినాడు అతని మామ వెంటనే స్పందించి తల్లి వద్దకు చేర్చాడు విద్య భ్యసం 16 సంవత్సరాల వయసులోనే ఆర్డర్ స్మిత్ గ్లాస్కో విశ్వవిద్యాలయంలో చేరి నైతిక తత్వశాస్త్రం అభ్యసించాడు ఇక్కడ ఉన్నప్పుడు స్మిత్ స్వేచ్ఛ వాదం తర్కం ప్రసంగాలలో నైపుణ్యం సంపాదించాడు 1740లో స్మెల్ ఎగ్జిబిషన్ అవార్డు పొందినాడు ఆ తరువాత ఆక్స్ఫర్డ్ లోని బాలియోల్ కళాశాలలో చేరినా...

మహాన్ న్యూస్

# బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయం, హైదరాబాద్








అంకం రాహుల్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కేంద్ర మంత్రి, మాజీ హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ "50 రోజులుగా కొడుకు మృతదేహం కోసం తల్లిదండ్రుల ఆర్తనాదం... ప్రభుత్వం వెంటనే స్పందించాలి" హైదరాబాద్ కాచిగూడ నుండి అనుమానాస్పద పరిస్థితుల్లో అదృశ్యమై, అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సింగరాయకొండలో శవంగా గుర్తించబడిన బీటెక్ విద్యార్థి అంకం రాహుల్ కుటుంబాన్ని శుక్రవారం మాజీ కేంద్ర మంత్రి, మాజీ హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు బాగ్‌లింగంపల్లిలోని బీసీ రాజ్యాధికార సమితి కార్యాలయంలో పరామర్శించారు. గత 50 రోజులుగా తమ కుమారుడి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావాలని, న్యాయం చేయాలని ఆవేదనతో దీక్ష కొనసాగిస్తున్న రాహుల్ తల్లిదండ్రులను దత్తన్న ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ- చేతికి అందిన కుమారుడు అనుమానాస్పద పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. రాహుల్ మృతిపై తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్న ప్రతి అనుమానాన్ని ప్రభుత్వం, పోలీసులు పారదర్శకంగా నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో బాధ్యులైన నిందితులను గుర్తించి చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ క్లిష్ట సమయంలో కళాశాల యాజమాన్యం, తెలంగాణ ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. దీక్షా స్థలం నుండే ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజుతో ఫోన్‌లో మాట్లాడిన దత్తాత్రేయ, సుమారు 50 రోజుల క్రితం సింగరాయకొండలో ఖననం చేయబడిన అంకం రాహుల్ మృతదేహాన్ని వెంటనే వెలికితీసి, కుటుంబ సభ్యులకు అప్పగించి, స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ నేతృత్వంలో గత 50 రోజులుగా ఎలాంటి వెనుకడుగు వేయకుండా బాధిత కుటుంబానికి అండగా నిలిచి న్యాయం కోసం చేస్తున్న అకుంఠిత పోరాటాన్ని దత్తాత్రేయ ప్రత్యేకంగా అభినందించారు. బీసీ రాజ్యాధికార సమితి డిమాండ్లు అంకం రాహుల్ మృతిపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు నిర్వహించాలి. మృతదేహాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు అప్పగించాలి. నిందితులను గుర్తించి చట్టప్రకారం కఠిన శిక్షలు విధించాలి. బాధిత కుటుంబానికి కళాశాల యాజమాన్యం మరియు ప్రభుత్వాలు తగిన నష్టపరిహారం, పూర్తి న్యాయం అందించాలి. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి ముఖ్య కార్యదర్శి పోశాల సరస్వతి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, బీసీ ఐక్య పోరాటాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్దే, ముక్కపల్లి లక్ష్మి, ప్రముఖ న్యాయవాది సంతోషి నేత తదితరులు పాల్గొన్నారు.

# కాసా సుబ్బారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మన

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు కాసా సుబ్బారావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం కాసా సుబ్బారావు భారతదేశం ప్రముఖ పత్రిక సంపాదకులను సుబ్బారావు గారి జననం, 23 జనవరి 1896 నెల్లూరు జిల్లా కావలి పట్టణం మరణం 16 జూన్ 1961 ఇతర పేర్లు మదర్ ప్రసిద్ధి పత్రిక సంపాదకుడు స్వతంత్ర సమరయోధులు రచయిత మొత్తం హిందూ తండ్రి సుందర రామారావు తల్లి రాంబాయి బాల్యము విద్యాభ్యాసం కాసా సుబ్బారావు 23 జనవరి 1896 రోజున నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మి ంచాడు ఇతని తల్లి రామాబాయమ్మ తండ్రి సుందర రామారావు యజ్ఞ వైశ్యన్య బ్రాహ్మణులు ప్రథమ శాఖ ఇతని పూర్వీకులు మహారాష్ట్ర ప్రాంతం నుండి నెల్లూరుకు వలస వచ్చారు ఇతడు ఉన్నత పాఠశాల విద్య నెల్లూరులో పూర్తిచేసి మద్రాసు ప్రెసిడెంట్ కళాశాల నుండి ఫిలాసఫీ ప్రధాన విషయంలో డిగ్రీ పుచ్చుకున్నాడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మద్రాసు కాలేజీలో ఇతనికి గురువు ఆశా సుబ్బారావు పై అతని గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ బోధనల ప్రభావం జీవితాంతం ఉండేది డిగ్రీ పూర్తి అయిన తర్వాత న్యాయ శాస్త్రంలో పట్టా సంపాదించాడు కానీ కారణాంతరాల వల్ల న్యాయవాద వృత్తి చేపట్టలేదు పైగా రాజమండ్రి వెళ్లి ఉపాధ్యాయ శిక్షణ పొందాడు నెల్లూరు జిల్లా కందుకూరు జిల్లా కోర్టు మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పదవిలో కొంతకాలం పనిచేశాను ఈ ఉద్యోగం అతనికి ఇవ్వలేదు రాత్రి వేళల్లో స్కూలు సమీపంలో ఉన్న 50 మంది వయోజనులకు చదువు చెప్పి వారిని అక్షరభ్యాసులుగా తీర్చిదిద్దారు ఈ ఉద్యోగానికి రాజీనామా చేసి భార్య భవాని భాయ్ తల్లి రామారావు కలిసి నెల్లూరు జిల్లా పల్లిపాడు లో గాంధీజీ ప్రారంభించిన పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో ఉన్నాడు చతుర్వేదుల వెంకట కృష్ణయ్య దిగుమర్తి హనుమంతరావు బుచ్చి కృష్ణమ్మ పొండిపడుచు పున్నయ్య తదితర ఆశ్రమ వాసులతో కలిసి సత్యం అహింస నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారు భవాని భాయ్ ఆశ్రమంలో ప్రొహిషనరీగా ఆశ్రమ ఉద్యోగినిగా ఉన్నట్టు రికార్డులు ఉంది చిన్న అపార్థం వచ్చి సుబ్బారావు ఆశ్రమాన్ని విడిచిపెట్టినట్టు వెన్నెలకంటి రాఘవయ్య శృతి శకలాలులో గ్రంథస్థం చేశారు 1932 ప్రాంతాలలో భవానీ భాయ్ మరణించి సుబ్బారావు సుబ్బారావు విధురుడు అయ్యాడు ఉపాధ్యాయ వృత్తి తర్వాత 1921లో కాసా సుబ్బారావు మద్రాస్ వచ్చి స్వరాజ్యం ఆంగ్ల దినపత్రికలో ఉపసంపాదకుడిగా చేరాడు టంగుటూరి ప్రకాశం ఈ పత్రికలు స్థాపించాడు మద్రాసు ప్రెసిడెన్సీలో నివసించే ఆంధ్రుల విపక్షపు గురయ్యే వారిని టంగుటూరి ప్రకాశం భావించారు మద్రాస్ ఆంధ్రులకు బాసటగా స్వరాజ్యం ప్రారంభించారు ఈ పత్రికకు ప్రకాశం పంతులు మేనేజింగ్ డైరెక్టర్ గా సంపాదకుడిగా వ్యవహరించాడు గేయం కనిక్కర్ ఇన్చార్ ఎడిటర్ గా వ్యవహరించేవాడు కాసా సుబ్బారావుతో పాటు ఎస్ఎస్ వరదాచారి కోలవెన్ను రామకోటేశ్వరరావు ఏం చలపతిరావు మొదలైన వారు ఈ పుత్రిక ఉపసంపాదకులుగా వ్యవహరించారు ఈ పత్రిక 1921లో ప్రారంభమై 1935 వరకు వెలువడింది జర్నలిస్టుగా కాస సుబ్బారావు పురానించడానికి ఈ పత్రిక ఎంతగానో తోడ్పడింది ఈ పత్రిక ఉత్పాన పట్టణాలను ఇతడు తన



ఖాసా సుబ్బారావు

మెయిన్ ఇన్ ద లైన్ లైట్ గ్రంథంలో ఎంతో హృద్యంగా వర్ణించాడు ఆర్థిక సంక్షోభం వల్ల ఈ పత్రిక మూత పడింది రంగుటూరి ప్రకాశం ఈ పత్రికలో పనిచేసే కార్మికులకు వేతనాలు చెల్లించలేక పోతే ఇతడు కార్మికుల పక్షాన నిలిచాడు కార్మికులకు వేతనాలు చెల్లించాలని ప్రకాశంకు ఘాటైన లేక వ్రాసేవారు ఇతడు స్వరాజ్య దినపత్రిక మూతబడిన తర్వాత కలకత్తాలోని లిబర్టీ ఇండియన్ ఫైనాన్స్ బొంబాయి లోని ప్రివేన్సీ జర్నల్ మద్రాసులో ఇండియన్ ఎక్స్ప్రెస్ ఆంధ్రప్రభ దినపత్రికలో సంపాదకుడిగా పనిచేశాడు ఈరోజు వీడి యొక్క వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పూర్ కమిటీ సభ్యులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం


# సాఫ్ట్ వేర్ నుంచి సాగువైపు

**నిజామాబాద్ :** నేటి తరం యువత చదువు పూర్తి కాగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించాలనో.. లక్షలు ఖర్చు చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా, లండన్ వంటి విదేశాలకు వెళ్లాలనో కలలు కంటుంది. కానీ.. తెలంగాణకు చెందిన ఒక సాధారణ రైతు బిడ్డ మాత్రం ఆ గ్లామరస్ ఐటీ ప్రపంచాన్ని, విదేశీ అవకాశాలను కాలదన్ని తాను పుట్టిన మట్టిలోనే వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించింది. నిజామాబాద్ జిల్లా చింతలూరు గ్రామానికి చెందిన సంజనా రెడ్డి సరికొత్త అగ్రి ఎంట్రపెన్యూర్‌గా మారి నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటోంది. ఆమె సక్సెస్ జర్నీ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారడమే కాకుండా.. లక్షలాది మంది నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.సంజనా రెడ్డి ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత మంచి ఐటీ కంపెనీలో ఉద్యోగం సంపాదించింది. కానీ ఆ ఉద్యోగంలో చేరలేదు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లాలనే లక్ష్యంతో ఎఇఒూ, ఉఖీఇ పరీక్షలు రాసి, మంచి స్కోర్‌తో అమెరికాలోని ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీలో అడ్మిషన్ కూడా సాధించింది. అంతా సిద్ధమై అమెరికాకు పయనమయ్యే సమయంలో ఆమె తనను తాను ఓ ప్రశ్న వేసుకుంది. 'ఉన్నత చదువుల కోసం నా సొంత ఊరిని, దేశాన్ని విడిచి విదేశాలకు ఎందుకు వెళ్లాలి ? నేను చదువుకున్న చదువును, టెక్నాలజీని



ఇక్కడే నా కళ్ల ముందే ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఎందుకు ఉపయోగించకూడదు ?' అని ఆలోచించింది. తాను ఒక రైతు బిడ్డ కావడంతో చిన్నతనం నుండి రైతులు పడే కష్టాలను, నష్టాలను సంజన కళ్లారా చూసింది. నెలల తరబడి ఎండనక, వాననక కష్టపడి పంట పండిస్తున్నప్పటికీ దళారీల వల్ల, మార్కెట్ ఒడిదుడుకుల వల్ల రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని గ్రహించింది. ఈ సమస్యకు టెక్నాలజీ, వ్యాపార ఆలోచనలతో చెక్ పెట్టాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే తను రోజూ పొలంలో చేసే పనులను, వ్యవసాయ జీవన విధానాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ప్రారంభించింది. అలా ఆమె పోస్ట్ చేసిన పసుపు సాగు గురించిన ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఆ వీడియో తెచ్చిన క్రేజ్‌తో ప్రజలు నేరుగా తమ పొలం నుంచే స్వచ్ఛమైన పసుపును కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపించారు.ఈ ఊహించని అవకాశాన్ని వ్యాపారంగా మార్చుకుంటూ ఆమె 'ఇందూరు ఫార్మ్స్' అనే ఈ-కామర్స్ స్టార్టప్‌ను ప్రారంభించింది. రైతుల నుంచి పంటను నేరుగా ఎటువంటి దళారీల ప్రమేయం లేకుండా మంచి ధరకు కొనుగోలు చేసి డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా నేరుగా వినియోగదారులకు డెలివరీ చేయడం ప్రారంభించింది. నేడు ఈమె వ్యాపారం కేవలం తెలంగాణకే పరిమితం కాకుండా.. ఆంధ్రప్రదేశ్, బెంగళూరు, చెన్నై వంటి దేశంలోని ప్రధాన మెట్రో నగరాలకు విస్తరించింది.సంజన విజయగాథపై సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆమె ఎక్కడ పుట్టిందో.. ఆ మూలాల నుంచే ఎదగాలని నిర్ణయించుకోవడం అత్యంత స్ఫూర్తిదాయకమని అంటున్నారు. నిజమైన మార్పు ఎప్పుడూ మూలాల నుంచే మొదలవుతుందని.. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి ఇంత పెద్ద వ్యాపారాన్ని నిర్మించడం అద్భుతమని, తాను జీవితాంతం చూసిన సమస్యకు టెక్నాలజీతో పరిష్కారం కనుగొన్న సంజన నిజమైన ఎంట్రప్రెన్యూర్ అని నెటిజన్లు కొనియాడుతున్నారు. రైతు కూతురిగా మొదలైన ఆమె ప్రయాణం.. నేడు వందలాది మంది రైతులకు దిక్సూచిగా మారిందని ప్రశంసిస్తున్నారు. నిజంగా సంజనా ప్రయాణం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం.

## ఆర్కే ధావన్ జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు పెద్దలు ఆర్కే ధావన్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క పూర్తి పేరు రాజేందర్ కుమార్ ధావన్ వీరి యొక్క జననము 16 జూలై 1937 మరియు మరణము, 6 ఆగస్టు 2018 భారత జాతీయ కాంగ్రెస్ నాయకులలో ఒకరిగా మరియు రాజ్యసభ సభ్యుడిగా ఉన్న ఒక భారతీయ రాజకీయ నాయకుల ధావన్ రాజ్యసభ పార్లమెంటు సభ్యుడు 2004 నుండి 2010 వరకు నియోజకవర్గ బీహార్ వ్యక్తిగత వివరాలు పుట్టింది రాజేంద్ర కుమార్ ధావన్ 16 జూలై 1937 జన్మస్థలం చీనియేట్ పంజాబ్ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం పంజాబ్ రాష్ట్రం పాకిస్తాన్ మరణస్థలం, 6 ఆగస్టు 2018 వయస్సు 81 సంవత్సరంలో న్యూఢిల్లీ భారత దేశంలో చనిపోయినాడు వాటి భారత జాతీయ కాంగ్రెస్ యువత భాగస్వామి ఆచలమోహన్ మరణం 2012 వృత్తి రాజకీయ నాయకుడు ప్రధాని ఇందిరాగాంధీకి వ్యక్తిగత కార్యదర్శిగా మరియు నమ్మకస్తుడిగా ధావన్ 1984 ఇందిరా గాంధీ హత్యకు ప్రత్యక్ష సాక్షి ప్రధానమంత్రి కి వ్యక్తిగత సహాయకుడిగా ముఖ్యంగా భారతదేశంలో ఎమర్జెన్సీ సమయంలో ఆయన అసమానమైన అధికారాన్ని మరియు ప్రభావాన్ని పొందాడు ప్రధానమంత్రికి ద్వార పాలకుడిగా సమాచారాన్ని మరియు ప్రాప్యతను నియంత్రించడానికి ఆయనకు మంచి అవకాశం ఉండేది మరియు సివిల్ సర్వీస్ నియామకాలలో ఆయన కీలక పాత్ర పోషించాడు ఆయన చండీగఢ్లోని పంజాబీ విశ్వవిద్యాలయం నుండి పొట్ట బదులు అయ్యాడు విచారణ కమిషన్ అధిపతి జస్టిస్ మల్హోర్ ప్రార్నల్ దక్కర్ హత్యపై విచారణకు ధావన్ ఇచ్చిన సమాధానాలు విశ్వసనీయం కాదని వర్ణించారు మరియు అనుమానం సూది అతని ప్రమేయం లేదా భాగస్వామ్యం వైపు బలంగా చూపిస్తుందని అన్నారు అయితే ఇందిరా కుమారుడు రాజీవ్ మొదట ధావను తన పదవి నుంచి తొలగించిన తర్వాత అన్ని ఆరోపణల నుండి అతని నిర్దోషిగా ప్రకటించారు ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా వాంగ్మూల్యం ఇవ్వడానికి నిరాకరించినందుకు 1977 జనతా పార్టీ ప్రభుత్వ హాయంలో ఆయనను జైల్లో పెట్టారు ఆయన సెప్టెంబర్ 1995 నుండి ఫిబ్రవరి 1996 వరకు పివి నరసింహారావు నేతంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ లో రాష్ట్ర మంత్రిగా స్వతంత్ర బాధ్యత పని చేశాడు ధావన్ 81 ఏళ్ల వయసులో, 6 ఆగస్టు 2018న ఢిల్లీలో మరణించాడు వ్యక్తిగత జీవితం 16 జూలై 2012 నా ఆర్కే ధావన్ 74 సంవత్సరాల వయసులో అచలమోహన్ ను వివాహం చేసుకున్నాడు ఈరోజు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవం మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## అటవీ అధికారులపై దాడి కేసు..

## మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సహా 8 మందికి జైలు శిక్ష

**అదిలాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సార్సాలలో అటవీ శాఖ అధికారులపై జరిగిన దాడి కేసులో అటవీ అధికారుల పోరాటం ఫలించింది. విధి నిర్వహణలో ఉన్న అటవీ సిబ్బందిపై కర్రలతో దాడి చేసి, రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసులో ఎట్టకేలకు ఆదిలాబాద్ కోర్టులో తుది తీర్పు వెలువడింది. ఆనాటి ఈఖీూ చోళే అనితపై కొందరు వ్యక్తులు అమానుషంగా దాడి చేసిన ఘటనకు సంబంధించి కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సుదీర్ఘ విచారణల తర్వాత.. ఆసిఫాబాద్ జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణరావ్ తో పాటు మరో ఏడుగురిని దోషులుగా నిర్ధారిస్తూ న్యాయస్థానం జైలు శిక్ష ఖరారు చేసింది.కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సార్సాల అటవీ అధికారులపై దాడి కేసులో 7 ఏళ్ల తర్వాత తీర్పు వెలువడింది. 2019లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఘటనలో ఆదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం 8 మంది నిందితులను దోషులుగా నిర్ధారించి, ఒక్కొక్కరికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది. 2019 జూన్ 30న ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని కొత్త సార్సాలలో అటవీ భూమిలో మొక్కలు నాటేందుకు అధికారులు సిబ్బంది వెళ్లారు. దీంతో అక్కడి గ్రామస్థులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే అప్పటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చోళే అనిత నేతృత్వంలోని బృందంపై కొందరు వ్యక్తులు కర్రలతో దాడి చేయగా, ఎఫ్.ఆర్.ఓ అనితతో పాటు పలువురు అటవీ సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. అటవీశాఖ సిబ్బందిపై దాడి ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మొత్తం 39 మందిపై హత్యాయత్నం, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, దాడి, తదితర అభియోగాలతో కేసులు నమోదు చేశారు. డీఎస్పీ సత్యనారాయణ దర్యాప్తు పూర్తిచేసి 2020లో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణలో భాగంగా 300 మందికి పైగా సాక్షుల వాంగ్మూలాలు, ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం ఆసిఫాబాద్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణరావ్, భూరం పోసం, పుల్ల శ్రీకాంత్, కొట్ట మల్లేష్, బొబ్బర శంకర్, రాజశేఖర్, భూరం మల్లేష్, శ్యామలను దోషులుగా తేల్చి 6 నెలల జైలు శిక్ష విధించింది. ఏడేళ్ల న్యాయ పోరాటం అనంతరం వెలువడిన ఈ తీర్పుతో అటవీ శాఖ అధికారులు తమకు కోర్టులో న్యాయం జరిగిందని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న అధికారులపై దాడులను సహించబోమనే స్పష్టమైన సందేశాన్ని కోర్టు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కేసు విచారించిన ఆదిలాబాద్ లోని ఎస్సీ, ఎస్టీ జిల్లా న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దానియా రుతు తీర్పు వెలువరించారు. ఈ కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్. రమణారెడ్డి ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించగా, ప్రస్తుత కాగజ్ నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ నోడల్ ఆఫీసర్ గా ఉన్నారు. కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఈశ్వర్ సింగ్ లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి విచారణ సజావుగా జరిగేలా చేశారు.


## అల్పపీడనం... పలు ప్రాంతాల్లోవానలు

**హైదరాబాద్ :** వాయవ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీనికి తోడు కోస్తాంధ్ర, తెలంగాణ మీదుగా మహారాష్ట్ర వరకు ప్రస్తుతం ద్రోణి విస్తరించి ఉంది. ఈ మార్పుల ప్రభావంతో శుక్రవారం ఏపీ వ్యాప్తంగా ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని వాతావరణశాఖ అధికారులు స్పష్టం చేశారు. గంటకు 40- 50 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. వర్షం కురుస్తున్నప్పుడు, ఉరుములు, ఈదురుగాలుల సమయంలో చెట్ల కింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని, తెగిపడిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యంతో పాటు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, అనంతపురం జిల్లాల్లో

మహాన్ న్యూస్

# తీతోర్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు టీతోర్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి నటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం 19వ శతాబ్దపు ప్రారంభంలో కాశీ ప్రజల అధిపతులలో ఒకరు అతను సీయోమ్లి వంశానికి చెందిన వాడు అతను కాశి కొండలలో ఒక భాగమైన నోంగ్ క్లౌకు సియోం రాజుగా ఉండేవాడు అతని ఇంటి పేరు సియోమిహి అతను అతను తన భూభాగంలోని ప్రముఖ వంశాల సాధారణ ప్రతినిధులైన తన మండలితో కార్పొరేట్ అధికారాన్ని పంచుకునే రాజ్యాంగబద్ధమైన అధిపతి కాశీ కొండల నియంత్రణను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలకు వ్యతిరేకంగా సింగ్ బ్రిటిష్ వారిపై యుద్ధం ప్రకటించి పోరాడాడు పుట్టింది సుమారు 1802 మై రాంగ్ మేఘాలయ భారతదేశం మరణించిన తేదీ 17 జులై 1835 వయసు 32 నుండి 33 సంవత్సరాలు దాకా బ్రిటిష్ ఇండియా ప్రసిద్ధి చెందింది వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటం కార్యాలయం మేఘాలయలోని కాశీ కొండలలో ఉన్న కర్సఫ్రా సి యోమ్ షిప్ అధిపతి అతను 17 జూలై 1835న మరణించాడు మేఘాలయలో అతని మరణాన్ని ఊటీ రోత్ సింగ్ దినోత్సవంగా జరుపుకుంటారు లో ఎండా బో సంధిని ముగించిన తరువాత బ్రిటిష్ వారు బ్రహ్మపుత్ర లోయ పై నియంత్రణ సాధించారు సి నోట్ లోని వారి ఆక్రమిత ప్రాంతాలను మరియు దిగువ అస్సాంలో కొత్తగా స్వాధీనం చేసుకున్న ఆక్రమిత ప్రాంతాలకు మధ్య కాశీ కొండలు ఉన్నాయి వారాల ప్రయాణాన్ని మరియు మలేరియా ఉన్న ప్రాంతాన్ని నివారించడానికి గౌహతిని సిహలేటుతో అనుసంధాన్నించడానికి ఈ ప్రాంతం గుండా రహదారిని నేర్పించాలని వారు కోరుకున్నారు ఉత్తర భూభాగానికి బ్రిటిష్ గవర్నర్ జనరల్ ఏజెంట్ అయిన డేవిడ్ స్కాట్ రోడ్డు ప్రాజెక్టుకు అనుమతికి బదులుగా అస్సాంలోకి వెళ్లే కనుమల దువార్ల లోని ఆస్తులను తిరిగి పొందడానికి యు టి రోత్ సింగ్ ఆసక్తి చూపుతున్నాడని చేసుకున్నాడు రెండు రోజుల దర్బార్ న్యాయస్థానం సమావేశం తర్వాత బ్రిటిష్ వారి ప్రతిపాదనకు సభ అంగీకరించింది రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి రాణీ రాజు బలరాం సింగ్ దువార్లపై యూత్ సింగ్ యొక్క హక్కులను వ్యతిరేకించినప్పుడు అతను తన హక్కును నిరూపించుకోవడానికి డిసెంబర్ 1828 లో సాయుధులైన ఒక బృందంతో వెళ్ళాడు బ్రిటిష్ వారు తనకు మద్దతు ఇస్తారని అతని నమ్మకం గా ఉన్నాడు కానీ దానికి బదులుగా సిపాయిల బృందం అతని మార్గాన్ని అడ్డగించి అతనికి ఎదురుపడింది బ్రిటిష్ వారు అస్సాంలో బలగాలను పెంచుతున్నారని వార్త వచ్చినప్పుడు యు ధీరోత్ సింగ్ మళ్లీ దర్బార్ను సమావేశపరిచి నోంగ్ గ్లాస్ ను ఖాళీ చేయమని బ్రిటిష్ వారికి ఆదేశాలు జారీ చేశాడు బ్రిటిష్ వారు ఏమాత్రం పట్టించుకోలేదు మరియు కాశీలు 1829 ఏప్రిల్ 4న నోంగ్ క్లాసులోని బ్రిటిష్ సైనిక స్థావరంపై దాడి చేశారు అతని ఆదేశాల మేరకు అతని మనుషులు ఇద్దరు అధికారులైన రీచార్యుడు వెడ్డింగ్ ఫీల్డ్ మరియు ఫిలిం బౌల్స్ బర్లను చంపారు ప్రతికారంగా యూటీరోట్ సింగ్ మరియు ఇతర హాసి అధిపతులపై బ్రిటిష్ సైనిక చర్యలు ప్రారంభమయ్యాయి ఆంగ్లో కాశీల వద్ద తుపాకులు లేవు మరియు వారి వద్ద కత్తులు దాలులు వెల్లులు మరియు బాణాలు మాత్రమే ఉండేవి వారికి బ్రిటిష్ సలహా యుద్ధ పద్ధతుల్లో శిక్షణ లేదు మరియు దూరం నుండి చంపగల శత్రువుతో బహిరంగ యుద్ధంలో పాల్గొనడం అసాధ్యమని వారు త్వరలోనే గ్రహించారు అందువల్ల వారు కార్యకలాపాలకు పాల్పడ్డారు ఇది సుమారు నాలుగు సంవత్సరాల పాటు కొనసాగింది కత్తి మరియు డాలు వంటి దేశీయ ఆయుధాలతో పోరాడాడు బ్రిటిష్ వారు అతనిపై కాల్పులు జరపడంతో అతను ఒక గుహలో దాక్కుని తన గాయానికి చికిత్స చేసుకోవలసి వచ్చింది. చివరకు అతను 1833 జనవరిలో బ్రిటిష్ వారిచే పట్టుబడి దాకా




కు బహిష్కరించబడ్డారు బ్రిటిష్ వారు బంగారు నాణేలతో లంచం ఇచ్చిన అతని ముఖ్యులలో ఒకరు అతను దాక్కున్న ప్రదేశం గురించి చెప్పారు అతను జూలై 17న మరణించాడు మేఘాలయ లో ప్రతి సంవత్సరం అతని వర్ధంతిని రాష్ట్ర సెలవుగా జరుపుకుంటారు ఈరోజు మీరు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# డిలీమిటేషన్ బిల్లు గులాబీలో అయోమయం

**హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ ఉంటుంది భారత రాష్ట్ర సమితి. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం మీద ఇష్టానుసారంగా మాట్లాడేవారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని.. హోం శాఖ మంత్రి అమిత్ షా ను తీవ్రస్థాయిలో విమర్శించేవారు. ఒక దశలో తన సొంత పత్రికలో ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయించేవారు. అయితే ఇప్పుడు సీన్ మారినట్టు కనిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ విషయంలో భారత రాష్ట్ర సమితి వైఖరి మారిపోయినట్టు కనిపిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన పార్లమెంటు నియోజకవర్గం ప్రక్రియపై రాజకీయ పార్టీలు వాటి లక్ష్యాలకు అనుగుణంగా స్పందిస్తున్నాయి. అయితే ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి ఒకరకంగా ట్విస్ట్ ఇచ్చింది. కెసిఆర్ సూచనల మేరకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అత్యంత వ్యూహాత్మకంగా ఒక ప్రకటన చేశారు. డీ లిమిటేషన్ బిల్ మీద ఇప్పటివరకు కెసిఆర్ ప్రతికూలమైన స్వరాన్ని వినిపించారు. ఇప్పుడు ఒకసారిగా గొంతు సవరించుకున్నారు. తన కుమారుడు కేటీఆర్ ద్వారా డీలిమిటేషన్ బిల్లుకు పార్టీ తరఫునుంచి జై కొడుతున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య వాటా తగ్గకుండా ఉండాలని.. అప్పుడే సపోర్ట్ చేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్లో 24% వాటా ఉంది. దీనిని వచ్చే రోజుల్లో కూడా అదే విధంగా కొనసాగించాలి. ఇది డిమాండ్ ను కేటీఆర్ మళ్లీ తెరపైకి తీసుకొచ్చారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఉంటే దక్షిణాది రాష్ట్రాలకు విపరీతంగా అన్యాయం జరుగుతుందని గతంలో కేసీఆర్ అనేవారు. ఇప్పుడు అదే మాటను కేటీఆర్ కూడా అంటున్నారు. అంతేకాదు దక్షిణాది రాష్ట్రాలు పకడ్బందీగా అభివృద్ధి చెందుతున్నాయని.. అటువంటి రాష్ట్రాల మీద కేంద్రం డి లిమిటేషన్ పేరుతో కత్తి దూయకూడదని కేటీఆర్ చెబుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలిగితే తాము తీవ్రంగా స్పందిస్తామని కేటీఆర్ హెచ్చరించారు. పార్లమెంట్లో ప్రస్తుతం 543 స్థానాలు ఉన్నాయి. ఈ ప్రకారం సౌత్ స్టేట్స్ మొత్తం కలిపి 24 శాతం బాట కలిగి ఉన్నాయి. వచ్చే రోజుల్లో సీట్ల సంఖ్య యావ శాతం ఫార్ములా ప్రకారం పెరిగిపోతే.. అప్పుడు దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గదు. కేటీఆర్ అంటున్నట్టుగానే 24 శాతం వాటా ఉంటుంది. అలాంటప్పుడు కేటీఆర్ హెచ్చరించడంలో అర్థం ఏముంది. దక్షిణ ప్రాంతానికి చెందిన ప్రజల ప్రయోజనాలను కాపాడే ఫార్ములాను బిల్లులో చేర్చాలని కేటీఆర్ అంటున్నారు. ఈ ప్రకారం చూసుకుంటే డిలిమిటేషన్ బిల్లు కు గులాబీ పార్టీకి ఎటువంటి అభ్యంతరం లేదు . మరి ఇన్ని రోజులపాటు డీ లిమిటేషన్ బిల్లు మీద వ్యతిరేక వార్తలు రాసిన భారత రాష్ట్ర సమితి కరపత్రిక నమస్తే తెలంగాణ పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకుంటే. . అత్యంత బాధగా ఉంటుంది. పాపం..

**కేటీఆర్ కు తత్వం తెలిసొచ్చిందా**

రాజకీయాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన



వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరాజయంపై ఆయన మొదటిసారి అత్యంత పారదర్శకంగా.. ఆత్మపరిశీలనాత్మకంగా స్పందించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎంపీ వద్దిరాజు నివాసంలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. ఓటమికి గల కారణాలను ముక్కుసూటిగా అంగీకరించారు. "మా కళ్లు నెత్తికెక్కాయి కాబట్టే మూడోసారి అధికారంలోకి రాలేకపోయాం. ఈ ఓటమిలో 100 శాతం మా తప్పులే ఉన్నాయి. ప్రజల తీర్పును గౌరవిస్తూనే.. మా లోపాలను తప్పకుండా సరిదిద్దుకుంటాం" అని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ 1.8 శాతం ఓట్ల వ్యత్యాసం గత ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలు బలంగా నమ్మారని కేటీఆర్ పేర్కొన్నారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉండటంతో ఇతరులకు కూడా ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లు భావించారని ఆయన అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ కేవలం 1.8% ఓట్ల తేడాతో అంటే దాదాపు నాలుగు లక్షల ఓట్ల వ్యత్యాసంతోనే అధికారాన్ని కోల్పోయిందని గుర్తు చేశారు. అయితే 2018 ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి బీఆర్ఎస్ ఓటు బ్యాంకు దాదాపు 10% తగ్గడం వాస్తవమేనని ఆయన అంగీకరించారు. కాంగ్రెస్, బీజేపీలపై విమర్శల బాణాలు రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉంటుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాధికారం కోసం తహతహలాడుతున్న బీజేపీకి ఇక్కడ కనీసం సీఎం అభ్యర్థే లేరని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తరహా ఫలితాలే పునరావృతమవుతాయని.. బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కవని జోస్యం చెప్పారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవీకాలం చివరి ఆరు నెలల్లో ఏదో మ్యాజిక్ చేసి మళ్లీ అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారు. కానీ, ప్రజలు కాంగ్రెస్ మార్కు మోసపూరిత ప్రయత్నాలను అస్సలు నమ్మరు." అని కేటీఆర్ అన్నారు. మెట్రో విస్తరణ, డీలిమిటేషన్ అంశాలపై స్పష్టత హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనే రాయదుర్గం నుండి శంషాబాద్ ఎయిర్పోర్టు వరకు మెట్రో పనుల టెండర్లు పూర్తి చేసి, ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించామని తెలిపారు. 24 నెలల్లో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టు టెండర్లను కాంగ్రెస్ రాగానే రద్దు చేసిందని, ఇప్పుడు 28 నెలల తర్వాత మళ్లీ కొత్తగా ప్రకటిస్తూ డ్రామాలు ఆడుతోందని ఆరోపించారు. పార్టీనే సుప్రీం గతకొద్ది రోజులుగా 'టీఆర్ఎస్' పేరుతో కొత్త పార్టీ రిజిస్ట్రేషన్ అవుతుందనే ప్రచారంపై కేటీఆర్ స్పందించారు. ఎవరైనా ఆ పేరును తిరిగి వాడాలని చూస్తే బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఖచ్చితంగా అభ్యంతరం వ్యక్తం చేస్తారని, ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా "తాను అయినా, మరెవరైనా సరే.. పార్టీ కంటే పెద్దవాళ్లు కాదు. పార్టీనే సుప్రీం" అని కేటీఆర్ కేడర్‌కు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. మొత్తానికి కేటీఆర్ చేసిన ఈ ఆత్మపరిశీలన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త చర్చకు దారితీశాయి. తప్పులను ఒప్పుకుంటూనే భవిష్యత్తులో కాంగ్రెస్‌పై పోరాటానికి పార్టీని సమాయత్తం చేసే వ్యూహంతో కేటీఆర్ ఉన్నట్లు స్పష్టమవుతోంది.

## చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీరాములు అందెల

**ఆటో భరత్ కు మద్దతుగా పోస్టర్లను విడుదల చేసిన శ్రీరాములు అందెల**



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం జులై 17** ఇటీవల వనపర్తి జిల్లాకు చెందిన చంచరి భరత్ కుమార్ ఆటో డ్రైవర్ గా తన జీవనాన్ని కొనసాగిస్తూ తన ఆటో వెనక మతం మారడం అనేది తండ్రిని మార్చుకోవడంతో సమానం....ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరు హిందువులే అని రాయగ ఆ యొక్క ఆటోను అత్తాపూర్ లో అన్యమతస్తుడు అడ్డుకొని పరుష పదజాలంతో దూషించి ఆటో భరత్ పై దాడి చేసిన నేపథ్యంలో ఈరోజు ఆటో భరత్ కు మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు మహేశ్వరం నియోజకవర్గ కాషాయ శ్రేణులతో కలిసి చార్మినార్ లోని శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆటో భరత్ రాసిన వ్యాఖ్యలతో కూడిన వాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హిందువులపై మరియు ఆలయాలపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. హిందూ సమాజం తమ మత విశ్వాసాలను వ్యక్తీకరించే హక్కును కాపాడాలని, ఆటో భరత్‌పై జరిగిన దాడి ఘటనపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ సమాజానికి సంబంధించిన ప్రతి అంశంలో బీజేపీ అండగా ఉంటుందని, భావ ప్రకటన స్వేచ్ఛను ప్రతి ఒక్కరికీ సమానంగా పరిరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి , చాంద్రాయణగుట్ట కంటెస్టెడ్ ఎమ్మెల్యే మహేందర్, బిజెపి రాష్ట్ర నాయకులు, రంగారెడ్డి, భాగ్యనగర్, గోల్కొండ జిల్లాల బిజెపి నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా మోర్చా నాయకురాలు, మరియు బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ :** తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మొదట పరిశీలించారు. తర్వాత చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి , ఉల్లంపల్లి గ్రామాల్లో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం 7 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల తహసీల్దారులు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల స్కీము ఎత్తి వేయాలనే కుట్రలు మానుకోవాలి

**హైద్రాబాద్ :** రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు 8 వెలకోట్లు వెంటనే విడుదల చేయాలని, ఈ స్కీము ఎత్తివేయాలనే కుట్రలు మానుకోవాలని, ఈ స్కీమునుయధాతథంగా పాత పద్ధతిలోనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు శుక్రవారం హైదరాబాద్ కలెక్టరేటుముట్టడించారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ నిఖిల్ పటేల్, నీల వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహిస్తూ మాకు న్యాయం చేయండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఈ స్కీముకు బడ్జెట్ ఇవ్వకుండా ముఖ్యమంత్రి పేద కులాల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు చదువుకుంటుంటే కూడా ఓర్వలేక పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. పేద కులాలు చదువుకోకుండా కుట్రలు చేస్తున్నారు. ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేసి కుట్ర చేస్తున్నారు అంటే 23 వేల ప్రభుత్వ పాఠశాలను రద్దు చేస్తామని బహిరంగంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే ఎంతో ఉన్నత విద్య ప్రమాణాలతో బలహీన వర్గాల జీవితాల మార్పు, అభివృద్ధి చేస్తున్న గురుకులాలను కులాల పేరు మీద వద్దు అంటూ పెద్ద సంస్కర్త లాగా పలుకుతూ రద్దు చేసే కుట్రకు తెర తీస్తున్నారని విమర్శించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో చేరుకుల రాజెందర్ ,నిఖిల్ ఎటిట్, అనంతయ్య, , కిరణ్ కుమార్, మోహన్ వంశీ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీట్ 2026 ఫలితాలలో అగ్రస్థానంలో శ్రీ చైతన్య విద్యార్థులు

నీట్ 2026 ఫలితాలలో ఆల్ ఇండియాలోనే శ్రీ చైతన్య విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని శ్రీ చైతన్య విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ,సీమ బొప్పన తెలియజేశారు. ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో మొదటి ర్యాంకు, ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో తెలుగు రాష్ట్రాలు సాధించిన టాప్ 10లో ఎనిమిది ర్యాంకులు చైతన్య విద్యార్థులు సాధించినవేనని తెలిపారు. రోజు రోజుకు విద్య విధానంలో వస్తున్న పెను

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551